తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
26 ఆగష్టు 2024
పేజీలు : 08
Follow :

# పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్ర జెండానే భరోసా




వార్తా మెయిన్ పేజీలో..

- కొత్తగూడెం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు సీతారామ నీళ్లను మళ్లించేందుకు కృషి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరోజూలై (25) జనంసాక్షి :** కార్మికులకు, కర్షకులకు, పేదవర్గాల ఎర్ర జెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజల పక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సిపిఐ నిలబడిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు పునరుద్ఘాటించారు. ఆదివారం చుంచుపల్లి మండలం, ఉమ్మడి పెనగడప గ్రామ పంచాయతి పరిధిలోని పెనగడప గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్బంగా మన్నెం వెంకన్నా, పఠాన్ ఖాసీం ఖాన్, అలీం, తాజుద్దీన్, రహీం జానీ, కుంచం శ్రీనివాస్, ఆదిమూలం శ్రీను, కుంచం మల్లయ్య, గోపాల్, బరగడి నాగరాజు, బరగడి సాగర్, ఓడపల్లి ధర్మయ్య, కృష్ణవేణి, గొగ్గెల వీరభద్రం, పూనెం నాగరాజు, తగరపు రవి, బి రవి, నవీన్, శ్రీనివాస్, మన్నెం భాస్కర్, రఘు తదితరుల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి 120 కుటుంబాలు కూనంనేని, సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు.



## ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ మంత్రి ఆర్డీఆర్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి చల్లగా చూడాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని అన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించి, పాడిపంటలతో తులతూగేలా చల్లని ఆశీస్సులు అందజేయాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

### ఘనంగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాలు - ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో వెలసిన ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి చాలా మహిమ కలిగిన దేవత అని, ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా అమ్మవారు కాపాడుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం తాళ్లగడ్డలోని ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో తాళ్లగడ్డ గణనీయంగా అభివృద్ధి సాధించిందని అన్నారు. ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ఆ తల్లి అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బైరు వెంకన్న, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, ఉప్పల ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ తహెర్ పాషా, బత్తుల జాని యాదవ్, సుంకరి రమేష్, ఆకుల లవకుశ, మాజి ఎంపిపి నెమ్మాది భిక్షం, కక్కిరేణి నాగయ్య, గోవింద్, శ్రీనివాస్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపికైన యస్ డి.నాసర్ పాషా

- కాంట్రాక్ట్ కార్మికులకు పరిసర ప్రాంత నిరుపేదలకు అండగా నాసర్ పాషా
- అవార్డును చీకటి సూర్యులకు అంకితమిచ్చిన నాసర్ పాషా
- సింగరేణి ఉద్యోగుల సహకారంతోనే సేవా కార్యక్రమాలు..



**మణుగూరు, ఆగస్టు 25 (జనంసాక్షి):** సేవ చేయాలనే ఆలోచన కొందరికి దక్కుతుంది అలాంటి వారిలో మణుగూరు సింగరేణి సేవా సమితి సభ్యులు ప్రముఖ సామాజిక సేవకులు, కార్మిక నాయకులు యస్ డి నా సర్ పాషా కి రావటం ఎంతో గర్వకారణమని బహుజన సాహిత్య అకాడమీ (బి.ఎస్.ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని బీఎస్ ఏ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా నాజర్ పాషా జమీల బేగం కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్ సి ,ఎస్ టి, బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్ళటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా కళాకారులకు సంఘ సేవకులకు ,రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందచేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో సెప్టెంబర్ 5 వ తేదీన నిర్వహించే బహుజన రైటర్స్ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సేవా రత్న నేషనల్ అవార్డు కు నాసర్ పాషా ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ,తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు ఆరు వందల మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. అందులో భాగంగా సింగరేణి సేవా సమితి సభ్యులుగా అనాథ విద్యార్థులకు,చెవిటి మూగ విద్యార్థులకు, వృద్ధాశ్రమాలకు సింగరేణి ఉద్యోగుల సహకారం తో ఆయన చేస్తున్న సేవలను ప్రత్యేకించి ఆదివాసీలకు,నిర్వాసిత గ్రామాల ప్రజలు ఎదొర్కొనే ప్రధాన సమస్యలు, ఉపాధి ,అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్న ఆయనను బి.ఎస్ ఏ సెలక్షన్ కమిటీ గుర్తించి ఈ అవార్డును ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాషా జమీలా బేగం దంపతులకు ఎంపిక లేఖ తో పాటు, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు ను ప్రకటించిన సందర్భంగా నా సర్ పాషా తమ అనుభూతిని వ్యక్తం చేస్తూ.... బి ఎస్ ఏ సెలక్షన్ కమిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్న మణుగూరు ఏరియా యాజమాన్యం సింగరేణి ఉద్యోగులకు ఈ అవార్డు ను అంకిత చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ ఏ విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు పసుల రమేష్, నల్లా జ్యోతి,బి శ్రీనివాస్ మరియు నా సర్ పాషా కుటుంభ సభ్యులు జమీలా బేగం,హేర్షద్ బాబు, ఎండి వాహేద్,నల్లా కోవేల తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెంచిన పెన్షన్లు ఇవ్వాలి..

**భద్రాచలం, ఆగస్టు 25 (జనం సాక్షి):** వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన పెన్షన్లు ఇవ్వాలని ప్రముఖ హేతువాది సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్, ఈటే రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని మానసిక వికలాంగుల పట్ల, వృద్ధుల పట్ల ప్రభుత్వం చేయలేని పనిని కూడా తమకున్న దాంట్లో సేవా సమితి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయుడు, మేకల లత, సభ్యులు లంక యుగంధర్ రావు, అప్పన్న దాసు బాబు, భూక్య కిషన్, బొక్క పున్నమయ్య, బర్ల జాన్ కుమార్, మారం ఈశ్వర్ రెడ్డి, కోట ప్రభాకర్ రావు, కనుకు వెంకటేశ్వర్లు, విష్ణు, భూకే శిల్ప, తలపాల అప్పారావు, కంభంపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో గజరావు భూపాల్ ఐపిఎస్



**భద్రాచలం (కల్చరల్) ఆగస్టు 25 (జనంసాక్షి):** భద్రాద్రి రామయ్య ను ఆదివారం ఐపీఎస్ అధికారి గజరావు భూపాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూల వరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీ తయ్యారమ్మ వారి సన్నిధిలో వేద ఆశీర్వచనము చేసి స్వామి వారి ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయి బాబా పాల్గొన్నారు.

## 28న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ కు శంఖుస్థాపన




భద్రాచలం, ఆగస్టు 25 (జనం సాక్షి): సేవ్ భద్రాద్రి సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.1 కోటి తో నిర్మించ తలపెట్టిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆగస్ట్ 28వ తేదీ (బుధవారం) ఉదయం 8:17 నిమిషములకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సేవ్ భద్రాద్రి అధ్యక్ష, కార్యదర్శులు ఐ టీ సి పి ఎస్ పి డి ప్రముఖ గుత్తేదారు పాకాల దుర్గాప్రసాద్, ఆర్యవైశ్య జిల్లా మహాసభ మాజీ అధ్యక్షులు చారు గుళ్ళ శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్రిడ్జి సెంటర్ రోడ్ లో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి వారి దేవస్థానం స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ వేడుకకు పాత్రికేయులందరూ కుటుంబ సమేతంగా హాజరు కావలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం అనంతరం అల్పాహార కార్యక్రమం ఉంటుందని అందరూ స్వీకరించి వెళ్లాలని వారు కోరారు.

## శ్రీనివాస మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ నిత్యావసర సరుకుల పంపిణీ





మణుగూరు, ఆగస్టు 25 (జనంసాక్షి):పుట్టుక పేదరికంలో ఉండొచ్చేమో కానీ జీవితం బంగారు బాట వేసుకుని అవకాశం ఒక విద్యతోనే సాధ్యపడుతుందని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అద్దంకి శరత్ అన్నారు. ఆదివారం మణుగూరు బాలవెలుగు పాఠశాలలోనీ పేద విద్యార్థులకు కోసం రెండు లక్షల పది పదివేలు రూపాయల సరుకులను ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన ,బడుగు, బలహీన వర్గాలు చదువుకు దూరంగా వుండి ,ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థుల కోసం, శ్రీనివాస మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి ఆర్థికంగా సహాయం చేస్తున్నామన్నారు.దీనిలో భాగంగా మణుగూరు సంతోష్ నగర్ లో ఉన్నటువంటి శ్రీవిద్య ఆశ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్నటువంటి విద్యార్థుల కోసం వారు ఆర్థిక ఇబ్బంది లేకుండా మూడు పూటలా భోజనం చేయుటకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ప్రయోజకులు కావాలని వారికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలను తీరుస్తానని పూర్తిస్థాయిలో చదువుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వర్లు ఉల్లెందుల సురేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, సిపిఐ మండల నాయకులు దుర్గాల సుధాకర్ చంపాల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలయ్యాయి..

భద్రాచలం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ దన్నాన తరుణ్



**భద్రాచలం ఆగస్టు 25 (జనం సాక్షి)** బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కానీ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలయ్యాయని భద్రాచలం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ధనన్న తరుణ్ నాయుడు అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలని, వ్యవసాయ రంగంలో తెలంగాణను నెంబర్ వన్ గా నిలవాలని లక్ష్యంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు రైతు బీమా లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి చిన్న రైతులను ఆదుకున్న విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై బిఆర్ఎస్ ప్రభుత్వం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల పితామహుడు, సామాజిక న్యాయ పరిరక్షకులు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి వేడుకలను జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో ఉన్న మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ వల్లనే బీసీలకు విద్య, ఉద్యోగాలో 27శాతం రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మల్కాజ్ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శీలం యాదగిరి మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు అండగా ఉన్నది బీపీ మండల్ అని, వారి ఉద్యమ స్ఫూర్తితో 1993 నుండి బీసీలకు 27శాతం విద్యా ఉద్యోగులలో రిజర్వేషన్లు పొందుతున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన జరిపి చట్టసభలలో వెనకబడిన తరగతులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సభా అధ్యక్షులు జనార్దన్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. దేశంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయని, ఇప్పుడు జరగవలసిన ఉద్యమం బీసీల రిజర్వేషన్ల ఉద్యమమని అన్నారు. మండల్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి బీసీ బిడ్డ తమ రిజర్వేషన్ల కోసం పోరడాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య, ముద్దం బిక్షపతి, తోట శ్రీనివాస్, గోపీనాథ్, జటంగి వీరస్వామి, వెంకట్, వీరబోయిన లింగయ్య, బారి అశోక్, పల్లెటి రమేష్, మధుకర్, మహేష్, రాజేష్, మల్లేష్, శ్రీను, నగేష్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మూడో మహాసభ

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలి

## సంఘ జిల్లా అధ్యక్షులుగా ఐతబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శిగా బుక్క రాంబాబు ఎన్నిక



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మూడవ మహాసభను జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన రాష్ట్రంలో జర్నలిస్టుల జీవితాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని, తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడులను నిరోధించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని, ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల కుటుంబాల కోసం ఎడ్యుకేషన్ సిస్టంలో ప్రత్యేక జీవో తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మృత్యు వాత పడుతున్న జర్నలిస్టులకు ఎక్స్ గ్రేషియా అందజేసి వారి కుటుంబానికి బాసటగా నిలవాలన్నారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించి, జీతాలు ఇవ్వాలన్నారు. చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఐతబోయిన రాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శిగా బుక్క రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎస్ కె. జానీ, ధరావత్ రవీందర్ నాయక్, చల్ల రామారావు, సంయుక్త కార్యదర్శిగా ఎరుకల సైదులు గౌడ్, టేకుల సుధాకర్, వంగాల వెంకన్న, కుర్ర గోపి, బి. శ్రీనివాస్, తొట్ల ఉపేందర్, కోశాధికారిగా పాల్వాయి యామిని, జిల్లా కార్యవర్గ సభ్యులుగా రావుల రాజు, లింగమూర్తి, శ్యామ్, జగదీష్, అజయ్, పరమేష్, గుడిపూడి ప్రభాకర్, రెడ్డి బిక్షం రూథర్, శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సలిగంటి పుల్లయ్య, పి. వెంకట్ రెడ్డి, బత్తిని వెంకటేష్, నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా సట్టు శ్రీను, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా పాల్వాయి జానయ్యను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీకి నాయిని శ్రీనివాస్ ను పంపాలని కమిటీ తీర్మానించింది. తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా లింగాల సాయి గౌడ్, కార్యదర్శిగా నందిపాటి సైదులు, కోశాధికారిగా వేల్పుల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా వెలుగు సైదులు, సహాయ కార్యదర్శిగా పుట్ట రాంబాబు, నాయిని రమేష్ లింగయ్యను ఎన్నుకున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామన్నపేట, ఆగస్టు 25 (జనం సాక్షి) : మండలంలోని వెల్లంకి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి 2006-07 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు పాత ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానం నిర్వహించారు. చనిపోయిన సహచర మిత్రులకు ఉపాధ్యాయులకు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, కృష్ణయ్య, ఏ వెంకటేశ్వర్లు, వెంకటరమణ, కె శశిధర్ రెడ్డి, స్వామి, కృష్ణ రెడ్డి , ఆరిఫ్, ఫాసిఉద్దీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నల్గొండటౌన్, ఆగష్టు 25(జనంసాక్షి):** 52వ జన్మదిన వేడుకల సందర్భంగా భూపాల్ రెడ్డి తన స్వగ్రామమైన ఉరుమండ్లలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వి.టి. కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితుల కోలాహలం మరియు వేద పండితుల ఆశీర్వచనాల మధ్యలో భారీ కేక్ ను భూపాల్ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, భూపాల్ రెడ్డికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. 52వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు కంచర్ల భూపాల్ రెడ్డిని భారీ గజమాలతో సత్కరించారు. కంచర్ల భూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమాలు మరియు గొల్లగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచడమే కాకుండా అనాథలకు దుప్పట్లు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, నల్గొండ, కనగల్ మండల అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, ఐతగోని యాదయ్య, మహిళా నాయకులు శరణ్య రెడ్డి, కొప్పుల విమలమ్మ మరియు తదితర ప్రముఖ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయి డ్రగ్స్ తో యువత జీవితాలు

# నాశనం అవుతున్నాయి

### ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



కొండమల్లేపల్లి, ఆగస్టు 25 ( జనంసాక్షి ) : నిషేధిత పదార్థాలైన గంజాయి డ్రగ్స్ తో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా గంజాయి, డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాల మీద ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మాదకద్రవ్య రహిత సమాజం ఏర్పాటు కొరకు మండలంలో పోలీసులు గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు యువత మత్తు పదార్థాల బారిన పడడం వల్ల వారి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు మాదక ద్రవ్యాలు సేవించే వారిని యూరిన్ టెస్ట్ ద్వారా గుర్తిస్తూ మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండే దిశగా అనేక కార్యక్రమాల ద్వారా యువకులకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు విక్రయిస్తున్నట్లు అనుమానాలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# క్రీడా నైపుణ్యాలు వెలికితీసేందుకే కృషి

## - ఐటిడిఎ పిఓ బి రాహుల్



పాల్వంచ, ఆగస్టు 25 (జనంసాక్షి) : జిల్లాలోని వివిధ క్రీడలలో పాల్గొంటున్న యువ క్రీడాకారుల ప్రతిభ పాటవాలు, నైపుణ్యాలు వెలికి తీసి వారికి నచ్చిన క్రీడలలో ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించే విధంగా తోడ్పాటు అందించడానికి ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మినీ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్, ఆర్చరీ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మేజర్ ధ్యాన్‌చంద్ ఒలంపిక్ హాకీ క్రీడాకారుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే యువకులు మేజర్ ధ్యాన్‌చంద్ హాకీ క్రీడాకారుడిని స్ఫూర్తిగా తీసుకొని మీరు ఏ క్రీడలలో అయితే పాల్గొంటారో తప్పనిసరిగా మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని పథకాలు సాధించాలని అన్నారు. ప్రతిరోజు చదువుతో పాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని మీరు అనుకున్న లక్ష్యం సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహ పడవద్దని, తప్పనిసరిగా గెలవడానికి యువకులు ప్రయత్నించాలని అన్నారు. ఆర్చరీ అథ్లెటిక్స్ లలో పాల్గొనే యువకులకు సంబంధిత కోచ్ లు పిల్లలు ఆడుతున్న విధానాన్ని గమనించి వారికి సలహాలు సూచనలు ఇచ్చి తప్పనిసరిగా ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగాలలో పిల్లలందరూ మొదటి స్థానంలో గెలుపొందడానికి వారిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్, హాకీ కోచ్ ఇమామ్, టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, హాకీ అసోసియేషన్ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ జిల్లాలోని క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

# వెంటనే డయాలసిస్ సేవలు ప్రారంభించాలి

## బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్




పాల్వంచ, ఆగస్టు 25 (జనంసాక్షి) : పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఎర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 23 మంది వైద్యులకు గను 12 మంది వైద్యులు మాత్రమే ఉన్నారని, ఇద్దరు గైనకాలజిస్టులకు గాను ఒక్కరే ఉన్నారని అదేవిధంగా ఆర్థోపెడిక్, కంటికి వైద్యులు లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి 24 గంటలు ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గతంలో 50 పడకలకు 50 ఆక్సిజన్ కన్వెక్టర్స్ ఉండగా ఇప్పుడు కేవలం 20 మాత్రమే ఉన్నాయని తెలిపారు. డయాలసిస్ సెంటర్ మంజూరై నెలలు గడుస్తున్నా ఇంకా డయాలసిస్ సేవలు అందుబాటులోకి రాలేదని వెంటనే డయాలసిక్ సెంటర్ ప్రారంభించాలని కోరారు. లక్ష మందికి పైగా జనాభా కలిగిన పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు అత్యవసర సేవలకు ఆసుపత్రికి రావాలన్నా, ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కటికల రంజిత్, సరోజ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి పదివేల ఆర్థిక సాయం అందజేత

## ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్



మర్రిగూడ, ఆగస్ట్ 25, (జనం సాక్షి ) ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి నెలకొంటుందని చెరుకు లింగం గౌడ్ అన్నారు. మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకుడు చెరుకు లింగం గౌడ్ ని ఆదివారం హైదరాబాదులో స్వగృహంలో కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన చెరుకు లింగం గౌడ్ గుడి నిర్మాణానికి పదివేల రూపాయల నగదు ఆర్థిక సాయం అందించారు. గ్రామ గౌడ కులస్తులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దం శ్రీనివాస్ గౌడ్ , ఆంజనేయులు, పోలగుని రమేష్, సురేష్ పాల్గొన్నారు.



# కత్తితో మెడ కోసుకొని వ్యక్తి మృతి



పాల్వంచ, ఆగస్టు 25 (జనంసాక్షి) : కత్తితో మెడ కోసుకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. వెంగళరావు కాలనీకి చెందిన రామకృష్ణ అనే వ్యక్తికి పదిహేనేళ్ళ క్రితం జరిగిన ఓ గొడవలో అతని తలకు బలమైన గాయం కాగా రామకృష్ణ మూడు నెలలు ఆస్పత్రిలో ఉండి చికిత్స పొందినాడు. రామకృష్ణ కి అప్పటినుండి పీ ట్స్ రావడం అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో గొడవ పడడం మానసిక పరిస్థితి సరిగా ఉండేది కాదు. ఈ క్రమంలో గత రాత్రి రామకృష్ణ ఒక్కసారిగా మానసికంగా లోనే కత్తితో మెడ కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ రామకృష్ణ తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది. టౌన్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుక



పాల్వంచ, ఆగస్టు 25 (జనంసాక్షి) : పట్టణంలోని త్రివేణ పాఠశాలలో కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ జి కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాలను సుందరంగా అలంకరించి శ్రీ కృష్ణుడికి పూజలు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణతో అలరించారు. చిన్నారుల వేషధారణలు చూపరులకు ఆకట్టుకున్నాయి. అదే విధంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కన్నుల పండువగా జరిపారు. ఈ క్రమంలో పాఠశాల ఆవరణ శ్రీ కృష్ణ భక్తి గీతాలతో కృష్ణమయమైంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్రచౌదరి, సిఆర్ఓ కె మురళీ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాని రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

## మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్త నాగరాజు



గుర్రంపోడు ఆగష్టు 25 (జనం సాక్షి) అర్హత ఉండి వివిధ సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారుల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్త నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు లేని రైతులు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, పట్టాదారు పాసు పుస్తకము, బ్యాంకు ఖాతా బుక్కుదరఖాస్తు ఫారముతో జత చేసి మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని వారన్నారు. అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.

# కష్టజీవుల హక్కుల కోసం పోరాడే నేత వై ఆర్ కె



నల్గొండటౌన్, ఆగష్టు 25(జనంసాక్షి) కార్మికుల, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన నేత యానాల రాధాకృష్ణారెడ్డి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని డాన్ బోస్కో వెనుక భాగంలో ఉన్న ఆయన గృహంలో వై ఆర్ కె ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్ జీవితం ప్రారంభించి కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాడని ,ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారి ఆశయ సాధన కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు సయ్యద్ హాశం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, బొల్లు రవీంద్ర కుమార్, వై ఆర్ కే రెడ్డి కుమారులు యానాల ప్రభాకర్ రెడ్డి యానాల కరుణాకర్ రెడ్డి, అడ్వకేట్ వెంకట్ రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై మంత్రుల ప్రకటనలతో గందరగోళం

## 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా

కారేపల్లి, ఆగష్టు 25(జనంసాక్షి) :



రైతురుణమాఫీపై రాష్ట్ర మంత్రులు రోజుకో ప్రకటనలతో రైతులలో గందరగోళం పుట్టిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం కారేపల్లి మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రూ. 2లక్షల మాఫీని ఆగష్టు 15 లోపు పూర్తి చేస్తానని వాగ్దానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు 40శాతం మాత్రమే పూర్తి చేయగలిగారన్నారు. ఇచ్చిన హామీలకు కొర్రిలు పెడుతూ, కాలయాపన చేస్తున్నారన్నారు. రైతు రుణమాఫీ కోసం పంటల పెట్టుబడికి ఇచ్చే రైతు భరోసా ఖరీఫ్ సగం అయినా ఇవ్వక పోవటం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. పట్టాదారు పాస్ బుక్‌తో సంబంధంలేకుండా రుణమాఫీ చేయాలని, రూ. 2లక్షలపైన ఉన్న అప్పును సైతం షరతులు లేకుండా అమలు చేయాలన్నారు. రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో నెం. 567ను సవరించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కి తుదిగడువు ప్రకటించి రైతులకు బ్యాంకులో ఉన్నరుణాలు మాఫీచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, రైతు సంఘం నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, కరపటి సీతారాములు, పాసిన్ని నాగేశ్వరరావు, వల్లభినేని మురళి, పండగ కొండయ్య, బజెట్ల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలం సమిష్టిగా ముందుకెళ్దాం

### కార్యకర్తలకు ఎమ్మెల్యే కొండంత అండ



కారేపల్లి, ఆగష్టు 25(జనంసాక్షి) :

కాంగ్రెస్ పార్టీలో కొత్తపాత అనే తారతమ్యం సమిష్టిగా ముందు కెళ్దామని, ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఉందని కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల , ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు తమకు ప్రాధాన్యత ఇవ్వటం లేదంటూ ఆవేదన వ్యక్త చేస్తున్న నేపధ్యంలో వీరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో కాంగ్రెస్ పటిష్టంగా ఉందని అసెంబ్లీ ఎన్నికలలో 5వేల మెజార్టీ, పార్లమెంట్ ఎన్నికలలో 15 వేలమెజార్టీ పార్టీ తీసుకరావటంలో ప్రతి కార్యకర్త పాత్ర ఉందన్నారు. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని దానిలో భాగంగా కొందరు నాయకులు తమ ఆవేదనను వెలిబుచ్చి ఉంటారన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత, న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి బాధ, సమస్య వచ్చినా ఎమ్మెల్యేకు చెప్పిందే తడువు దానిని పరిష్కరించే శక్తివంతుడు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అని కొనియాడారు. పార్టీలో అభిప్రాయ బేధాలు లేకుండా ముందుకు పోయి స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్ బానోత్ హిరాలాల్, దేగల ఉపేందర్, నాయకులు పర్సా సన్యత్‌కుమార్, బానోత్ రాంమ్మూర్తి, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, వాంకుడోత్ గోపాల్, గుగులోతు భీముడు, అజ్మీర నరేష్, కోటి అప్పారావు, ఎస్‌కె.సైదులు, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు లేక అవస్థలు

కారేపల్లి, ఆగష్టు 25(జనంసాక్షి) :




సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సోలార్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ గా పని చేస్తున్న సెక్యూర్టి గార్డుకు నెల నెల జీతాలు రాక అవస్థలు పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంస్థ సింగరేణి కాలరీస్‌లో ఉసిరికాయలపల్లి ప్రాంతంలో నెలకొల్పిన 39 మేగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ లో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 30 మంది వరకు సెక్యూర్టీ, ఇతర విభాగాలలో పని చేస్తున్నారు. వీరికి నెల నెల వేతనాలు ఇవ్వాల్సి ఉండగా వారికి సరిగా అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి మూడు నెలల వేతనాలు రావల్సి ఉందని వారు తెలిపారు. జీతాలు రాక కుటుంబాలు గడవటానికి అప్పులు చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థ సెక్యూర్టీ గార్డుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వటంతో పాటు నెలనెల వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## చర్చిలో యూత్ నాయకులు పైడిపల్లికి సన్మానం

పాల్వంచ, ఆగష్టు 25 (జనంసాక్షి) :

పట్టణ పరిధిలోని ఇందిరా కాలనీలో గల మెర్సీ గాస్పల్ చర్చి నందు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి పైడిపల్లి దుర్గా మహేష్‌ను ఆదివారం జిల్లా పాస్టర్ ప్రెసిడెంట్ జాన్ విల్సన్, బ్రదర్ దయాకర్‌లు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుర్గా మహేష్ మాట్లాడుతూ చర్చి నందు ఉన్న 18 సంవత్సరాలు మొదలుకొని 35 సంవత్సరాల లోపు ఉన్నటువంటి యువతి యువకులు యువజన కాంగ్రెస్ సభ్యత్వం నమోదు చేసుకొని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయపథంలో నడిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీయోను ప్రార్ధన మందిరం సంఘ పెద్దలు దారా చిరంజీవి మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా యువతను మంచి మార్గంలో నడిపించడానికి దుర్గా మహేష్ సరైన నాయకుడని అభివర్ణించారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు అత్యధిక సంఖ్యలో యువజన కాంగ్రెస్ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, జయంత్, అజిత్, వజ్జల రాము, వీర కుమార్, కొండలరావు, కృష్ణారావు, వేణు, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడిలో భక్తుల సందడి

పాల్వంచ, ఆగష్టు 25 (జనంసాక్షి) :

మండల పరిధిలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామాల మధ్య వేం చేసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తులు సందడి చేశారు. శ్రావణమాస 3వ ఆదివారం సందర్భంగా పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. పలువురు మొక్కుబడులు సమర్పించు కున్నారు. ఇదిలా ఉండగా పెద్దమ్మగుడిలో త్వరలో చేపట్టబోయే ఆలయ పున:నిర్మాణములకు గాను భక్తులు పలువురు విరాళాలు సమర్పించారు.






## ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

టేకులపల్లి, ఆగష్టు 25 (జనంసాక్షి):

టేకులపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ని ఇటీవల ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కోయగూడెం మాజీ సర్పంచులు కోరం ఉమా సురేందర్ ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఆదివారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బానోత్ దస్రు, కోశాధికారి గంగారపు శేషయ్య, ఉపాధ్యక్షుడు ఎం. డి. వై. పాషా, సహాయ కార్యదర్శి రాయల ప్రశాంత్ లకు ప్రత్యేకంగా శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ తోపాటు సభ్యులందరికీ కూడా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ఎన్నో ప్రజా సమస్యలను వెలికితీస్తూ అధికారులు, పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న జర్నలిస్టుల కలం ఎంతో ప్రాముఖ్యత చెందిందని అన్నారు. సామాజిక సేవలో పాత్రికేయుల సేవలు అమోఘమైనవని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కోరం ఉమా, ఈది గణేష్,భూక్యా సర్దార్, పాత్రికేయులు తోటకూరి శ్రావణ్ కుమార్, బోడ సూర్య, గుడిపూడి నరేష్, కడుదుల రాము, మాలోత్ వినోద్, చిర్రా సర్వేష్, తావుదోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వయనాడు వరద బాధితులకు విరాళాలు సేకరించిన సిపిఎం

భద్రాచలం, ఆగస్టు 25 (జనం సాక్షి)



కేరళ వయనాడు వరద బాధితుల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో విరాళాలు సేకరించడం జరిగిందని ఈదుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూమాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో భారీ వరదలు కారణంగా వయనాడు లో కొండలు విరిగి అనేకమంది పేద ప్రజలు మరణించడం జరిగిందని ఆ యొక్క వరద బాధితులకు సహకరించిన దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం వ్యాపారస్తులకు చిరు వ్యాపారస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, నాయకులు సాయిరాం, రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు, మహమ్మద్ బేగ్, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, జి తాతారావు, మద్ది శ్రీనివాస్ రెడ్డి, డింగి గురుమూర్తి, శీరపు శివ కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మత్తులు చేయండి

పాల్వంచ, ఆగష్టు 25 (జనంసాక్షి) :



పాల్వంచ మండలంలోని హమాలీ కాలనీలో రోడ్లు అధ్వానంగా మారాయని వాటికి మరమ్మత్తులు చేయాలని జనసేన నాయకులు కోరారు. ఆదివారం రోడ్లను పరిశీలించి వారు మాట్లాడుతూ రోడ్లు గుంతలుగా మారిన కనీసం అధికారులు స్పందించడం లేదని అన్నారు. ప్రమాదంగా మారిన గుంతలో అంబులెన్స్ రావటానికి కూడా ఇబ్బందికరంగా ఉందని కనీసం ఇటువైపు మున్సిపల్ అధికారులు చూడడం లేదని వాపోయారు. కాలువలో పెరిగిపోయిన చెత్తాచెదారంతో దోమల విజృంభించి విష జ్వరాలు వస్తున్నాయని, డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కావున తక్షణమే అధికారులు స్పందించి పిచ్చి చెట్లను నరికి పారిశుద్ధ్య పనులు చేపించాలని, రోడ్లు మరమ్మత్తులు చేయాలని జనసేన నాయకులు దేవగౌడ, ప్రసాద్ తదితరులు కోరారు.




### ఆగస్టు 26వ తారీఖున శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు

## ధర్నాను విజయవంతం చేయండి

**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖమ్మం పి డి ఎస్ యు ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ ఆఫీసులో జరిగింది. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్. పాల్గొని మాట్లాడుతూ. పిడిఎస్యు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట ధర్నాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల అవినీతిపై సిబిఐ ఈడి తో విచారణ జరిపించాలని ఆ కళాశాలకు అనుబంధం హాస్టల్స్ మౌలిక వసతులు లేక భోజనం కూడా సరిగా పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో ఉంది అధికంగా విద్యార్థుల దగ్గర నుంచి ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితి ఈ ఖమ్మం జిల్లాల కనపడతా ఉంది అయినా జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన పరిస్థితి ఖమ్మం జిల్లాలో గోడ మీద పిల్లి లాగా కనపడ్డ పరిస్థితి ఉంది అనుమతి లేకుండా ఖమ్మం నగరంలోని నడిపిస్తూ వాటిని గుర్తింపు రద్దు చేయాలని వారన్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి 2025 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియను నిలిపివేయాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు విజయవంతం ధర్నాలు విజయవంతం చేయాలని వారు విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ రామకృష్ణ గాంధీ అజయ్ సర్వేందర్ పాల్గొన్నారు.

## నేడు , రేపు ఖమ్మంలో సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

### - సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ వై విక్రమ్



**ఖమ్మం,(జనం సాక్షి):**
ఈనెల 26,27 తేదీల్లో ఖమ్మం నగరంలోని సుందరయ్య భవనంలో జరిగే రాష్ట్ర సోషల్ స్థాయి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వై విక్రమ్ తెలిపారు. మతోన్మాద ప్రమాదం సోషల్ మీడియాపై జరుగుతున్న ట్రోల్స్, దాడులు - కౌంటర్, ఫేక్ న్యూస్- ఫ్యాక్ట్ చెకింగ్, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు - సోషల్ మీడియా ప్రాధాన్యత,లోకల్ బాడీ ఎన్నికలు, (వాట్సాప్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ అప్డేట్స్),ఏ.ఏ., ట్విట్టర్ క్యాంపెయిన్స్,నెట్వర్క్ నిర్మాణం-కర్తవ్యాలు తదితర అంశాలపై క్లాస్ లు జరుగుతాయి అని తెలిపారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు ఎండి అబ్బాస్, బండారు రవికుమార్, జగదీష్, ప్రవీణ్, పిట్టల రవి, సుందర్ పాల్గొని అంశాలపై బోధిస్తారని ఆయన తెలియజేశారు. కావున సోషల్ మీడియా కేడర్ అందరూ 27వ తారీకు ఉదయం 9 గంటలకల్లా ఖమ్మం చేరుకోవాలని ఆయన కోరారు.

## అభివృద్ధి పనులలో సహకారం అందిస్తాం

### గుర్రంపోడు మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నక్కినబోయిన సతీష్



**గుర్రంపోడు ఆగష్టు 25 (జనంసాక్షి)**
ఈరోజు గుర్రంపోడు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశా ప్రకారం గుర్రంపోడు మండల పార్టీ అధ్యక్షులు తగుల్ల సర్వయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన నక్కినబోయిన సతీష్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ. సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సభ్యులు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ గ్రామంలోని పలు అభివృద్ధి పనులలో కాంగ్రెస్ యూత్ తరపున సహకారం అందిస్తామన్నారు. గ్రామంలో జరిగే అన్యాయాల పట్ల కాంగ్రెస్ యూత్ సభ్యులందరం కలిసి న్యాయం జరిగే విధంగా పోరాడుతామన్నారు. గ్రామం అభివృద్ధి చెందుటలో గ్రామస్తులతో సహా, కాంగ్రెస్ యూత్ సభ్యులం అధికారులతో మాట్లాడి గ్రామం అభివృద్ధి చిందే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని యువకుల్ని రాజకీయాల్లో మరింతగా రాణించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జాలచిన సత్తయ్య సయ్యద్ మియా వెలుగు యాదయ్య కుప్ప అమరేందర్ గౌడ్ జితేందర్ గౌడ్ మేడి వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెలుగు శ్రీను పోలేపల్లి భద్రయ్య షేక్ ఖాసిం ఇటికాల శేషయ్య కమతం జగదీశ్వర్ రెడ్డి కుప్ప యల్లేష్ షేక్ మదర్ షా మహేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### ఇద్దరు కొడుకుల్ని ప్రమాదంలో కోల్పోయిన తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం

కల్లూరు ఆగస్టు 25(జనం సాక్షి)
పది నిమిషాల్లో ఇంటికి చేరే యువకుడు గోకరి శివయ్య (23 )మృత్యు రూపంలో బొలెరో వాహనం ఢీకొని తిరిగి రానీ లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.కల్లూరు పంచాయతీ పరిధి గోపాలకుంట కాలనీకి చెందిన గోకరి వీరయ్య నారాయణమ్మ దంపతుల చిన్నకుమారుడు గోకరి శివయ్య (23), ఖమ్మం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శివయ్య పెద్దనాన్న పత్తి వెంకన్న అనారోగ్యంతో వైద్య సేవలు పొందుతున్న డు. పెద్దనాన్న ను ఆసుపత్రిలో పరామర్శించి ఆదివారం తెల్లవారుజామున ఖమ్మం నుండితిరిగి 2 వీలర్ పై కల్లూరు వస్తున్నాడు. ఈ నేపథ్యంలో కల్లూరు పట్టణ శివారు తెలంగాణ గ్రామ స్కూల్ వెళ్లే క్రాసింగ్ రహదారి సమీపానికి శివయ్య చేరుకోగానే హైవే ప్రధాన రహదారిపై సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వైపు కొబ్బరి బొండాల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తూ శివయ్య ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొని వాహనంపై నుంచి బొలెరో వాహనం ఎక్కి వెళ్ళటంతో యువకుడు తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు . సమాచారం తెలుసుకున్న పోలీసులుసంఘటనా స్థలం చేరుకొని మృతదేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వేంసూరు మండలం, కందుకూరు గ్రామానికి చెందిన మహేంద్ర బొల్లోరా వాహనం డ్రైవర్ కొండ మురుగుజాన్ పాల్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై ఎస్కే షాకీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రమాదాల్లో ఇద్దరు కొడుకుల్ని కోల్పోయిన నిరుపేద కుటుంబం**
స్థానిక గోపాలకుంటకు చెందిన గోకరి వీరయ్య నారాయణమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు కాగా ఇద్దరు కుమారులను ప్రమాదంలో కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతంగా మారింది. సుమారు 10 సంవత్సరాల క్రితం కల్లూరులో హెూటల్లో పని చేస్తూ ప్రమాదవశాస్తూ విద్యుత్ ప్రమాదానికి గురై రెండో కుమారుడు గోకర కోటేశ్వరరావు మృతి చెందాడు. ఆదివారం చిన్న కుమారుడు శివయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులకు ఇద్దరు కొడుకులు మంచి భవిష్యత్తు ఏర్పరచుకొని తమను పోషిస్తారు అని ఆశతో ఉండగా ఇద్దరిని కోల్పోవడంతో ఎవరు తమను పోషిస్తారు అంటూ రోధిస్తున్న తీరు చూపర్లను కంటతడి పెట్టిస్తుంది . సిమెంట్ బ్రిక్స్ లో శివయ్య పని చేస్తూ తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నాడు. ఎంతో కొంత సంపాదించి తమను చూసే కొడుకు చేయి దాటి పోవడంతో ఆ తల్లిదండ్రులను ఎవరు ఓదార్చలేకపోతున్నారు.



**శివయ్య భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**
రోడ్డు ప్రమాదంలో గోకరి శివయ్య అనే యువకుడు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, యువజన కాంగ్రెస్ నాయకులు ఆల్లకుంట నరసింహారావు, బొల్లం రామారావు, లక్కినేని రమేష్, దామాల రాజు, తాళ్లూరి రమేష్, ముసలయ్య, షేక్ అఫ్రోజ్, బొల్లం ఉపేందర్, తోట సుబ్బారావు, బొల్లం శంకర్ గౌడ్, మేకల సాంబశివరావు, ఎస్కే ఉస్మాన్, తదితరులు గోపాలకుంట లోని మృతిని స్వగృహానికి చేరుకొని భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దహన సంస్కారాలు నిమిత్తం భాగం ప్రభాకర్ చౌదరి, లక్కినేని రమేష్ 5,000 వేలు రూపాయలు సహాయం అందజేశారు. దశదినకర్మ కార్యక్రమానికి తమ వంతు సహాయం అందిస్తామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దృష్టికి మృతుని కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితిని తీసుకెళ్లి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### అఖిలభారత రైతు కూలి సంఘం

టేకులపల్లి, ఆగస్టు 25 (జనం సాక్షి):
రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రకటించింది. అధికారంలోకి వచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల మాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు అనేక కొర్రీలు పెడుతుందని అఖిలభారత రైతుల సంఘం,( ఏఐకేఎంఎస్ )టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ విమర్శించారు.అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 28న మండల కేంద్రంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. రైతు భరోసా, రైతుకూలీ భరోసా, అన్ని రకాల వరి ధాన్యంకు బోనస్ నీటి మూటలుగానే మిగిలి పోయాయని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయ రుణాలకు ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని, నూతనంగా రైతులందరికీ పంట రుణాలు అందించాలని, రైతు భరోసా ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని రకాల ధాన్యాలకు 1500 రూపాయలు బోనస్ చెల్లించాలని, రైతు కూలీలకు సంవత్సరానికి 1200 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ నాయకులు బిల్లు నాగేందర్, బానోతువెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి..

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేలు..



తుంగతుర్తి ఆగస్టు 25 (జనం సాక్షి) : గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల లో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనంలో నడుస్తున్నాయని వాటికి పక్క భవనాల నిర్మాణ ల మంజూరు కోసం నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు హైదరాబాదులోని సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన అడ్డగూడూరు. నాగారం. మద్దిరాల మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనంలో నడుస్తూ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు

# టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రవీందర్ నాయక్



మేళ్లచెరువు (జనం సాక్షి న్యూస్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని హేమ్లా తండాకు చెందిన ధరావత్ రవీందర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని జెడ్పి కార్యాలయ ఆవరణలో జరిగిన ఆ సంఘం 3వ జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీ ఎన్నికలో భాగంగా జిల్లా అధ్యక్షుడు ఐతబోయిన రాంబాబు రవీందర్ నాయక్ ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా బీపీ మండల్ 106వ జయంతి

## బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్త నరసింహస్వామి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25 (జనం సాక్షి) బీపీ మండల్ 106వ జయంతిని బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ రిజర్వేషన్ల పితామహుడు మాజీ ముఖ్యమంత్రి మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర ప్రసాద్ బిపి మండల్ 106వ జయంతి నీ బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నరసింహస్వామి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. బీసీల అధ్యుదు . (బీపీ మండల్) బిందేశ్వరి మండల ప్రసాద్.ఉత్తర ప్రదేశ్ లో 25 ఆగస్టు 1918లో జన్మించారు. ఆయన పెరిగింది బీహార్ లోని మాదాపూర్ జిల్లా మోరి గ్రామంలో. 1952లో బీహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున తొలిసారి గెలుపొందారు. బలహీన వర్గాలైన కుర్మి లపై అగ్రవర్ణ రాజపుత్రుల దాడులను ఖండించారు. ఈ దాడులపై అసెంబ్లీలో మాట్లాడానికి నాడు అసెంబ్లీలో బీహార్ సీఎం అవకాశం ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. అనంతరం సంయుక్త సోషలిస్టు పార్టీని స్థాపించారు. బీహార్ లో ఏడవ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే 1978లో మండల కమిషన్ ఏర్పాటు చేశారు. 1980 డిసెంబర్ 31న నివేదిక కూడా సమర్పించారు. ఆ నివేదిక పది సంవత్సరాల తర్వాత బీపీ సింగ్ ప్రధాని కలిసి మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ రకంగా ఆయన ఎన్నో సేవలను బీసీల కోసం అందించడం జరిగింది ఆయన ఆదర్శంగా మనమంతా తీసుకోవాలని బీసీలను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు పథకం లక్ష్మీనారాయణ గౌడ్, సాబన్ కార్ వెంకటేష్, రేకల శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ వెంకటాచారి, నరేష్, నారాయణ, మోహన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# వృత్తి చేస్తూ తాటి చెట్టుపైనే మృతి చెందిన గీతన్నకు ప్రభుత్వం

## ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలి..

**-తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య**



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 25(జనం సాక్షి): భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు గ్రామంలో గీత కార్మికుడు కాసుల రాములు తండ్రి నరసింహ శనివారం రోజున తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో తాటి చెట్టు పైన మృతి చెందడం జరిగింది. వృత్తి చేస్తూ మృతిచెందిన కాసుల రాములు మృతదేహాన్ని ఆదివారం రోజున తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య సందర్శించి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని ఎక్సైజ్ ఉన్నతాధికారులను కోరారు.

# ప్రభుత్వ బడుల బలోపేతం కోసం పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి..

- ◆డీఈఓ పోస్టులతో పాటు ఎంఈఓ పోస్టులను వెంటనే నియమించాలి..
- ◆పాఠశాలలు. విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి..
- ◆తుమ్మల లచ్చిరాం... టి యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు




**తుంగతుర్తి ఆగస్టు 25 (జనం సాక్షి)** రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన జిల్లాల్లో డిఇఓ పోస్టుల తో పాటు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టి యు టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లచ్చిరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకోర్టు పరిధిలో ఏకీకృత సర్వీస్ నిబంధనలు-బదులపై పర్యవేక్షణ కొరవడిందని ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కరువైందని దానికోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అన్నారు. రాష్ట్రంలో పర్యవేక్షణా ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు,ఎంపీఈవో పోస్టులను సృష్టించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం వారికి పర్యవేక్షణ బాధ్యతలు ఇవ్వాలని కోరారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయి వాటి పర్యవేక్షణ బాధ్యతను ఎంపీఈవోలకు అప్పగించాలని కోరారు,పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలుంటాయి. వాటి పర్యవేక్షణ బాధ్యత మండల విద్యాశాఖాధికారులకు యథాతథంగా ఉంచాలని,దీంతో అటు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు, ఇటు ప్రభుత్వ టీచర్లకు మేలు జరగడంతోపాటు పాఠశాలల పర్యవేక్షణ మెరుగుపడుతుందని అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్యను ప్రభుత్వం పది నుంచి 33కు పెంచిన ప్రభుత్వం జిల్లాకో డీఈవో పోస్టును మంజూరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి యు టి ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీర దేవన్న. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కైలాసం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్ రెడ్డి. రాష్ట్ర సహా అధ్యక్షులు దామెర శ్రీనివాస్. వనం దశరథ. సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తూరి కిషన్ ప్రసాద్. మామిడి అరవింద్. నాయకులు ఊట్కూరి జానకి రాములు,ధరణికోట రవికుమార్,యర్రంశెట్టి చలమందరావు గద్దల చంద్రశేఖర్ మరియు సూర్యాపేట జిల్లా నాయకులు శివరాత్రి వెంకన్న,మహ్మద్ షఫి,నోముల వెంకన్న తో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న ట్రంప్..

చింతపల్లి, ఆగస్టు 25(జనం సాక్షి) చింతపల్లి మండలం హరిజనపురం గ్రామానికి చెందిన చెట్టిపల్లి నాగరాజు కుమారుడు ట్రంప్ నాలుగో జన్మదిన వేడుకలు ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా వృద్ధాశ్రమంలో పాలు పండ్లు పంపిణీ చేశారు,ఆయన మాట్లాడుతూ తన కుమారై పుట్టినరోజు వేడుకలను వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకుంటూ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వృద్ధులు మరియు సైదులు, బిక్షం, మురళి తదితరులు పాల్గొన్నారు.



# మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

## - సామ అంజిరెడ్డి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
చత్తీస్ ఘడ్, జార?ండ్ రాష్ట్రాల్లో మాదిరిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్ తో పాటు ఉచిత కార్పొరేట్ వైద్యం, ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆ సంఘ జిల్లా సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల్లో ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణా త్యాగం చేసిన 1400 మంది అమరవీరుల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేసి పలు తీర్మానాలు రూపొందించారు.అనంతరం సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కొండేటి సుధాకర్, జిల్లా కార్యదర్శిగా అమృనాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్.కె.సయ్యద్, జిల్లా కోశాధికారిగా కట్టోజు గోపిని నియమించారు.తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కార్యదర్శిగా పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులుగా మేడబోయిన గంగయ్యను నియమించారు.హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులుగా శిల్ప శ్రీనివాస్, కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా వాసా కరుణాకర్ ను వియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడి సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడమర్తి లింగయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.కె.యూసఫ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోరి శైలేందర్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కుసుమ సిద్దారెడ్డి, కోతి మాధవి, మధుసూదన్ రెడ్డి, దయాకర్, మాతంగి విజయ్, బారీఖాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రావణ చివరి ఆదివారం బోనాలు

భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 25 (జనం సాక్షి)
శ్రావణమాసం చివరి ఆదివారం జిల్లాలో బోనాల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన పట్టణాలైనా భువనగిరి ,ఆలేరు, చౌటుప్పల్ మోత్కూరు, యాదగిరిగుట్ట , పోచంపల్లి రామన్నపేటల తో పల్లె పట్టణాలలో సాంప్రదాయ ఆచార పద్ధతుల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవార్లకు బోనాలు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. కోడిపుంజులు మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. తమ తమ కుల దైవాలను మొక్కుతోకులాల కతీతంగా భారీగా సాంప్రదాయ పద్ధతుల్లో పోతరాజులు శివసత్తు ల పూనకా లు డోలు వాయిద్యాలు మారు మ్రోగుతుండగా రోడ్లలో పూలు సుగంధ వాసనలు వెద జల్లుతూ నృత్యాలు కేరింతలతో చిన్నలు పెద్దలు ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు .

# నెమ్మికల్ లో శ్రీ శ్రీ దండు మైసమ్మ తల్లి అమ్మవారి బోనాల మహోత్సవ



ఆత్మకూరు యస్. ఆగస్టు 25 (జనం సాక్షి) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామం లోని దండుమైసమ్మ అమ్మ వారి ద్వితీయ బోనాల మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సూర్యాపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదివారం హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొప్పగాని వెంకట్ నారాయణ, %రాజు% మాజీ చైర్మన్ కొణతంసత్యనారాయణ,మారుపెద్ది శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తూడి నరసింహారావు,బత్తుల ప్రసాద్, బ్రహ్మం, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా నరసింహ



నకిరేకల్ ఆగస్టు 25 (జనం సాక్షి)
భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ గా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన పొలిమేర నరసింహనీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పెరిక ముని కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు.పొలిమేర నరసింహ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి మండలం ప్రతి గ్రామానికి పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలో తిరిగి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలని గడపగడపకు తీసుకెళ్లి పార్టీని బలోపేతానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో నకిరేకల్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ గా నన్ను నియమించిన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పెరిక ముని కుమార్,బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సి మొర్చ రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య,ఎస్సి మొర్చ రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, నియోజకవర్గ,మండల నాయకులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ దండు మైసమ్మ దేవస్థానం

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ప్రధమ వార్షికోత్సవం



ఆత్మకూరు (యస్ ). ఆగస్టు 25 (జనం సాక్షి)
దండు మైసమ్మ లిదర్శించుకున్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిరాంరెడ్డి దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సభ్యులు లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి మండల పరిధిలో ని నేమ్మికల్ శ్రీ దండు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బోనాలుపండుగ



గుర్రంపోడు ఆగష్టు 25 (జనం సాక్షి)
గుర్రంపోడు మండలం కొప్పల్ గ్రామం బోనాల పండుగ మహోత్సవం రంగా రంగా వైభవంగా ఘనంగా నిర్వహించారులి మన తెలంగాణ పండుగలలో బోనాల పండుగ కూడా ఒకటి. తెలంగాణ ప్రజలు చాలా సంతోషంగా జరుపుకునే పండుగ. ముఖ్యంగా మన జరిగే బోనాల పండుగ అంగరంగవైభవంగా జరుగుతుంది. అందుకే మన తెలంగాణ ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించింది.మొదట గోల్కొండ జగదాంబిక ఆలయంలో ప్రారంబమై తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల పండుగాను నిర్వహిస్తారు ఆషాఢమాసంలో ఈ బోనాల పండుగ తెలంగాణ ప్రాంతాలలో ఆనందంగా జరుపుకుంటారు . బోనాల పండుగలో ఎన్నో శాస్త్రీయ కారణాలు ఉన్నాయి.అసలు ఈ పండుగ నిర్వహించడానికి గల కారణాలు వాటిలో మనం కొన్ని ముఖ్యమైనవి తెలుసుకుందాము.మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, డప్పుగాళ్ళు, ఆటగాళు ్ళ తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గు) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంకరిస్తారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

చిట్యాల ఆగస్టు 25 (జనం సాక్షి)
నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కృష్ణుడు గోపికలు యశోద రాధ ల వేషాధారణలో అలరించారు. ఈ సందర్భంగా బాలబాలికలు శ్రీకృష్ణ జన్మ వృత్తాంతాన్ని మరియు శ్రీకృష్ణ భగవద్గీతలో చెప్పిన సత్యాలను కళ్ళకు కట్టేలా ప్రదర్శించి భవద్గీత సారాంశాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి,పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

